# ANDHRA PRADESH SPECIALITY HOSPITAL ASSOCIATION (ASHA)

(Society Registration No. 358 of 2014)

Deepika Residency, Flat No : G-8, Near Tenali Bypass Road, Mangalagiri-522503.
Guntur Dist. Andhra Pradesh

**PRESIDENT:**
Dr. K. Vijay Kumar
9010899955

**VICE PRESIDENT:**
Dr. S.V.L. Narayana Rao
9989277667
Mr. T. Chandra Mouliswara Rao
9618283789

**SECRETARY:**
Dr. Ch. Avinash
9652774407

**TREASURER:**
Dr. Naga Malleswara Rao
9440260155

**JOINT TREASURER:**
Mr. C. Giri Babu
9966533999

**ADVISORY BOARD:**
Dr. V. Murali Krishna
Dr. P.V. Ramana Murthy
Dr. Bollineni Bhaskar Rao
Dr. Ganni Bhaskar Rao
Dr. Tirumala Prasad

**CONTACT US:**
9676538536
ashaandhra@gmail.com


తారీకు : 01-04-2026.

## ఏప్రిల్ 1 నుండి ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్

ఆషా నిరసన

పేరుకుపోయిన బకాయిలను విడుదల చేయకపోవటం, నెలలు తరబడి విన్నవిస్తున్నా రాష్ట్రప్రభుత్వం ఏ మాత్రం స్పందించకపోవటం పట్ల నిరసన వ్యక్తంచేస్తూ మరోసారి ఏప్రిల్ **1వ** తేదీ బుధవారం నుండి

రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ (ఆషా) రాష్ట్ర కార్యవర్గం ప్రకటించింది.

ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రాష్ట్రంలో నెట్వర్క్ ఆసుపత్రులు పేద వర్గాల ప్రజలకు అందించిన వైద్య సేవలకు గాను ఇప్పటికే **రూ.3వేల కోట్లు** బకాయిలు పేరుకుపోయాయని, వాటిని గత డిసెంబర్ నెలాఖరు నాటికి చెల్లిస్తామని చెప్పిన రాష్ట్రప్రభుత్వం ఇంత వరకు చెల్లించలేదని, దానికి తోడు గత మూడు నెలలుగా బకాయిలు మరింత పెరిగి, ఆసుపత్రుల మనుగడే కష్టంగా మారిందని ఆషా కార్యవర్గం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

ఒకపక్క బకాయిలు చెల్లించకుండా, మరోపక్క యూనివర్సల్ హెల్త్ స్కీం అంటూ పదే పదే రాష్ట్రప్రభుత్వం ప్రకటనలు చేస్తోందని, ఇది ఎంత మాత్రం సరైన విధానం కాదని ఆషా కార్యవర్గం అభ్యంతరం వ్యక్తంచేసింది.

# ANDHRA PRADESH SPECIALITY HOSPITAL ASSOCIATION (ASHA)

(Society Registration No. 358 of 2014)

Deepika Residency, Flat No : G-8, Near Tenali Bypass Road, Mangalagiri-522503.
Guntur Dist. Andhra Pradesh



**PRESIDENT:**
Dr. K. Vijay Kumar
9010899955

**VICE PRESIDENT:**
Dr. S.V.L. Narayana Rao
9989277667
Mr. T. Chandra Mouliswara Rao
9618283789

**SECRETARY:**
Dr. Ch. Avinash
9652774407

**TREASURER:**
Dr. Naga Malleswara Rao
9440260155

**JOINT TREASURER:**
Mr. C. Giri Babu
9966533999

**ADVISORY BOARD:**
Dr. V. Murali Krishna
Dr. P.V. Ramana Murthy
Dr. Bollineni Bhaskar Rao
Dr. Ganni Bhaskar Rao
Dr. Tirumala Prasad


పాత పథకంలోని బకాయిలు చెల్లించకుండా, కొత్త పథకాన్ని ఎలా తీసుకొస్తారని, ఆషా ప్రశ్నించింది.

యు హెచ్ ఎస్ ప్యాకేజిల రేట్ల నిర్ణయం జరగలేదని, 2017నాటి రేట్లనే యుహెచ్సీలో కూడా అమలు చేస్తామంటే కుదరదని ఆషా వ్యతిరేకించింది.

ఒన్ టైం సెటిల్మెంట్ అన్నారు.. అదీ లేదు... వివిధ ప్యాకేజీల సవరణ లేదు.. యు హెచ్ ఎస్ రూపకల్పనలో భాగస్వామ్యమూ లేదు... అలాంటపుడు పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఎన్టీ ఆర్ వైద్య సేవ పథకం లక్ష్యం ఎలా నెరవేరుతుందని ఆషా ప్రశ్నిస్తోంది.

గత్యంతరం లేని పరిస్థితుల్లో ఎన్టీఆర్ వైద్య సేవ నెట్వర్క్ ఆసుపత్రులు చేపడుతున్న ఆందోళనకు ప్రజలు మద్ధతునివ్వాలని, తమ ఆవేదనను అర్ధంచేసుకోవాలని ఆషా రాష్ట్ర కార్యవర్గం విన్నవించింది.

రాష్ట్ర కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్(ఆషా)

డా. కె. విజయ్ కుమార్

ఆషా ప్రెసిడెంట్

మంగళగిరి.


**CONTACT US:**
9676538536
ashaandhra@gmail.com